RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 01 సంచిక - 351 పేజీలు - 05 వెల - 04/- మంగళవారం 03 సెప్టెంబర్ 2024



# బాధితులకు భరోసా.!

అర్ధరాత్రి బోటులో చంద్రబాబు.. 2లో

-విజయవాడలో వరదలో చిక్కుకున్న బాధితులను ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా బోటులో వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా -సింగ్‌నగర్, కృష్ణలంకలో పర్యటించి వరద బాధితుల కష్టాలను స్వయంగా పరిశీలించారు.

-ప్రభుత్వం ఆదుకుంటుందని ఎవరూ అధైర్య పడొద్దని హామీ



## రహదారులు, భవనాల రక్షణపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి.!

-ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలి.

- ఉన్నతస్థాయి సమీక్షలో అధికారులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశం



2లో

## బ్యాడ్మింటన్‌లో నితీశ్‌కు స్వర్ణం..



2లో

## చంద్రబాబు తన ఇంటిని కాపాడేందుకె బెజవాడను ముంచాడు.!

విజయవాడ సింగ్ నగర్ లో పర్యటించిన జగన్

వరద బాధితులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని వెల్లడి

ప్రభుత్వం నుంచి పైసా సాయం అందలేదని విమర్శలు

వాతావరణ శాఖ హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపణ

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 02: మానవ తప్పిదం వల్లే విజయవాడకు వరదలు వచ్చాయని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. వరద ప్రభావితానికి గురైన విజయవాడ సింగ్‌నగర్‌లో ఆయన పర్యటించారు.వరద ప్రాంతాలను పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. వరద సహాయక చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వర్షాలపై వాతావరణ శాఖ ఆగస్టు 28నే హెచ్చరించిందని, వరదలపై ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదని విమర్శించారు. ప్రజలను అప్రమత్తం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో ప్రభుత్వం స్పందించి ఉంటే ఇంత ముంపు ఉండేదికాదన్నారు. చంద్రబాబు ఇంటిని కాపాడేందుకు విజయవాడను ముంచేశారన్నారు. విజయవాడ ప్రజలకు ఈ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లక్షమంది నిర్మాసితులకు ఏర్పాటు చేసిన క్యాంపులు సరిపోవన్నారు. తక్షణమే మరికొన్నింటిని ఏర్పాటు చేయాలని సూచించారు. వరద బాధితులకు వెంటనే ఆర్థిక సాయం అందజేయాలని



జగన్ డిమాండ్ చేశారు.ఇదిలావుంటే.. తాజాగా విజయవాడలో పర్యటించిన జగన్.. వరద ప్రభావిత ప్రాంతాల్లోని బాధితులను పలకరించారు. విజయ వాడలోని కృష్ణలంక కరకట్టపై ఉన్న కొందరు బాధితులను ఆయన కలుసుకున్నారు. వారిని ఓదార్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల తర్వాత.. తొలిసారి వలంటీర్ల ప్రస్తావన తీసుకువచ్చారు. వలంటీర్లు ఉండి ఉంటే.. బాధితులకు ఆహారం, నీరు అందించేందుకు ఇబ్బందులు ఉండేవి కాదన్నారు. అంతేకాదు.. వలంటీర్ల సేవలను వినియోగించుకుని ఉంటే.. బాధితులను సమయానికి సురక్షిత ప్రాంతాలకు తీసుకువెళ్లేందుకు కూడా అవకాశం ఉండేదని పేర్కొన్నారు.

## ఏపీలో వరద పరిస్థితులపై సీఎం చంద్రబాబుతో ఫోన్ లో మాట్లాడిన ప్రధాని మోదీ.!



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 02: ఏపీలో భారీ వర్షాలు, వరద పరిస్థితులపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో చేపడుతున్న వరద సహాయ చర్యలను సీఎం చంద్రబాబు ప్రధాని మోదీకి వివరించారు. అందుకు మోదీ స్పందిస్తూ... ఇప్పటికే కేంద్రంలోని పలు శాఖలను ఆదేశించామని, రాష్ట్రానికి అవసరమైన సహాయం చేయాలని స్పష్టం చేశామని వెల్లడించారు. తక్షణమే ఆయా శాఖల నుంచి ఏపీకి అవసరమైన సామగ్రి పంపాలని ఆదేశించామని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మోదీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వరద సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్న మంత్రి నారా లోకేష్.!



వరద అంచనా, బోట్ ఆపరేషన్, ఆహారం, తాగునీరు పంపిణీ, విద్యుత్ సరఫరాలపై అధికారులతో సమీక్ష. 2లో

## ప్రకాశం బ్యారేజ్ వద్ద స్వల్పంగా తగ్గిన వరద ఉద్ధృతి..!

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 02 : విజయవాడలోని ప్రకాశం బ్యారేజీకి వరద ఉద్ధృతి స్వల్పంగా తగ్గింది. బ్యారేజీ మొత్తం 70 గేట్లు ఎత్తి 11.27 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజీ వద్ద 24.7 అడుగుల మేర నీటిమట్టం కొనసాగుతోంది. ప్రస్తుతం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరికను అధికారులు కొనసాగిస్తున్నారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉద్ధృతిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. బ్యారేజ్ గేట్లను పడవలు ఢీకొట్టిన ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. గేట్ల మరమ్మతులకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో మాట్లాడారు.ఎగువ ప్రాంతాల నుంచి వరద ఉద్ధృతికి కొట్టుకొని వచ్చిన నాలుగు బోట్లు ప్రకాశం బ్యారేజీ గేట్లకు అడ్డుపడ్డాయి. గేట్ల నుంచి విడుదల చేస్తున్న నీటికి అడ్డుగా మారడంతో నీరంతా నిలిచిపోయింది. పెరుగుతున్న కృష్ణా నది ఉద్ధృతితో పరీవాహక ప్రాంతం ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రకాశం బ్యారేజ్ వైపు వచ్చే మార్గాల్లో రాకపోకలపై పోలీసులు ఆంక్షలు విధించారు. బ్యారేజ్ వద్ద బోటు ఢీకొనడంతో 69వ పిల్లర్ దెబ్బతినగా 67, 68, 69 పిల్లర్ల మధ్య ఐదు ఇసుక బోట్లు కొట్టుకొచ్చాయి. నదిలో ఉన్న బోట్లను తీసే సాధ్యసాధ్యాలపై, అలాగే బ్యారేజీ పటిష్టత గురించి తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం జలవనరులశాఖ సలహాదారు కన్నయనాయుడుని ప్రకాశం బ్యారేజీ దగ్గరకు తీసుకువచ్చారు. ఇరుక్కుపోయిన బోట్లు, బ్యారేజి పటిష్టతను ఆయన పరిశీలించారు. కన్నయనాయుడు సలహా మేరకు బోట్లు తీసే విషయంలో ప్రభుత్వం ముందుకు వెళ్లే అవకాశం ఉంది.



మిగతా 2లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# రహదారులు, భవనాల రక్షణపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి.!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 02:
వరద ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు, భవనాల సంరక్షణ విషయంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో వరద ప్రభావిత జిల్లాలు కృష్ణా, గుంటూరు, పల్నాడు, పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించిన ఆర్ అండ్ బి శాఖ ఎస్.ఈ, ఈఈ, ఇతర అధికారులతో మంత్రి జనార్ధన్ రెడ్డి ఆర్ అండ్ బి ఉన్నతాధికారులు ఈ.ఎన్.సి, సీఈలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాల్లో వరదలు, రోడ్లు, భవనాల పరిస్థితులపై అధికారులను ఆరా తీశారు. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం సుమారు 2,000 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వరద ప్రభావం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తక్షణమే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. రహదారులు, భవనాలకు ఎటువంటి నష్టం వాటిల్లినా వాటిని వెంటనే ఆర్ అండ్ బి ప్రధాన కార్యాలయం మరియు కంట్రోల్ రూమ్ కు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా బ్రిడ్జిలు దెబ్బతిన్న ప్రదేశాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు వెంటనే ఏర్పాటు చేయాలని, ఎలాంటి ప్రమాదాలకు అవకాశం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో వరదల పరిస్థితులు సద్దుమణిగే వరకు ఆర్ అండ్ బి శాఖ అధికారులకు సెలవులు రద్దు చేశామని తెలిపారు. జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని ఆదేశించారు.

# బాధితులకు భరోసా.!

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 02:
బుడమేరు వరద ప్రభావంతో విజయవాడ నీటమునిగింది. సింగ్‌నగర్‌లో ఇళ్లు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఆదివారం మధ్యాహ్నం సింగ్‌నగర్‌లో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు బాధితులకు భరోసా కల్పించారు. ఆ తర్వాత అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా మరోసారి అక్కడికి వెళ్లి వారికి ధైర్యం చెప్పారు. చిమ్మచీకట్లో అరగంటకుపైగా బోటులో పర్యటించారు. సెల్‌ఫోన్లు, వీడియో కెమెరా లైట్ల వెలుతురులో ఆ ప్రాంతంలో తిరిగారు. బాధితుల సమస్యలను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో సహాయక చర్యలకు తలెత్తే ఇబ్బందులను వారికి చంద్రబాబు వివరించారు. కొద్ది గంటల్లోనే వ్యవస్థను చక్కదిద్దితానని హామీ ఇచ్చారు. విజయవాడలో ఇంతటి విపత్తు ఎప్పుడూ చూడలేదన్నారు. బాధల్లో ఉన్న ప్రజలకు ధైర్యం చెప్పాలనే అర్ధరాత్రి అయినా ముంపు ప్రాంతాల్లో పర్యటించినట్లు చెప్పారు. సమయం కొంచెం ముందు వెనుక అయినా వరద నీటిలో చిక్కుకున్న ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటామని స్పష్టం చేశారు. తాను ఇక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తానని తెలిపారు. సాధారణ పరిస్థితి నెలకొనేవరకూ పనిచేస్తామని చంద్రబాబు భరోసా కల్పించారు."చాలా మంది బాధల్లో ఉన్నారు. వరద తగ్గిందని అంటున్నారు. బాధితులకు ఆహారం అందిస్తున్నాం. నేనే స్వయంగా కొందరికి ఆహారం, నీరు అందించా. వారిలో ధైర్యం వచ్చింది. అధికారులతో సమన్వయం చేసుకొని బోట్ల సహాయంతో ఆహార పదార్థాలు పంపిణీ చేస్తాం. కొందరు ఇళ్లలో ఉండిపోతే, మరికొందరు బయటినుంచి ఇళ్లకు వెళ్లలేక ఆందోళన చెందుతున్నారు. హుద్‌హుద్ విలయానికి, నేటి విపత్తుకు వేర్వేరు పరిస్థితులు. ఇక్కడ నీరు సమస్యగా ఉంది. బోట్లలో వెళ్లి కొన్ని ఇళ్లే చూడగలుగుతున్నాం. అందరినీ బయటకు తీసుకొస్తాం."
ముంపు ప్రాంతాల్లో పర్యటన తర్వాత చంద్రబాబు విజయవాడ కలెక్టరేట్ వెళ్లి నగరంలో పరిస్థితిని మరోసారి సమీక్షించారు. ఆ తర్వాత అర్ధరాత్రి ఒంటిగంటకు ఆయన కృష్ణలంక ముంపు ప్రాంతాల్లో సీఎం పర్యటించారు. రక్షణగోడకు సమాంతరంగా ప్రవహిస్తున్న పదిన్నర లక్షల క్యూసెక్కుల వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఎవరూ అధైర్యపడొద్దని, అందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే సాధారణ స్థితి నెలకొంటాయని పేర్కొన్నారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు. విజయవాడ కృష్ణలంకలో ముంపు ప్రాంతాల పర్యటన తర్వాత ఇబ్రహీంపట్నం వెళ్లారు. అక్కడ వరద ఉధృతిని చంద్రబాబు స్వయంగా పరిశీలించారు.

# బ్యాడ్మింటన్‌లో నితీశ్‌కు స్వర్ణం..

ఆంధ్ర ప్రగతిసెప్టెంబర్ 02:పారాలింపిక్స్లో భారత్ జోరు కొనసాగుతోంది. బ్యాడ్మింటన్లో పతక వర్షానికి రంగం సిద్ధం చేసుకున్న భారత్..నితీశ్ కుమార్ పసిడి పతకంతో లెక్క మొదలెట్టింది. పురుషుల సింగిల్స్ ఎస్‌ఎల్3 విభాగంలో నితీశ్ కుమార్ చాంపియన్గా నిలిచాడు. సోమవారం జరిగిన పసిడి పోరులో గ్రేట్ బ్రిటన్ షట్లర్ జెనీయాపై 2-1తో గెలుపొందాడు. 21-14, 18-21, 23-21తో ఉత్కంఠగా జరిగిన ఫైనల్లో మెరుపు విజయం నమోదు చేశాడు.తొలి గేమ్ నెగ్గిన నితీశ్కు రెండో గేమ్లో గట్టి పోటీ ఎదురైంది. టైబ్రేకర్కు దారితీసిన నిర్ణయాత్మక మూడో గేమ్లో నితీశ్ పైచేయి సాధించాడు. 2009 రైలు ప్రమాదంలో కాలు కోల్పోయిన నితీశ్ కుమార్ ఐఐటీ మండి నుంచి ఇంజినీరింగ్ పట్టా పొందాడు. జీవితం ముగిసిందనుకున్న తరుణంలో బ్యాడ్మింటన్పై ఏర్పడిన మక్కువ నేడు నితీశ్ కుమార్ను పారాలింపిక్స్ చాంపియన్గా నిలబెట్టింది.అథ్లెటిక్స్లో యోగేశ్ రజత పతకం సాధించాడు. డిస్కస్ త్రో ఎఫ్56 ఫైనల్లో రెండో స్థానంలో నిలిచిన యోగేశ్ మరోసారి సిల్వర్ మెడల్ అందుకున్నాడు. టోక్యో పారాలింపిక్స్లో సిల్వర్ నెగ్గిన యోగేశ్.. ప్రపంచ చాంపియన్షిప్స్లోనూ రెండు సార్లు సిల్వర్ మెడల్ సొంతం చేసుకున్నాడు. 42.22 మీటర్ల దూరంతో యోగేశ్ పారిస్లో మళ్లీ సిల్వర్ మెడల్ దక్కించుకున్నాడు.

## వరద బాధితులకు దివీస్ సంస్థ ఆపన్నహస్తం..!

ఆంధ్ర ప్రగతి ఎన్టీఆర్ జిల్లా సెప్టెంబర్ 02:




తూఫాన్ కారణంగా గత రెండు రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో విజయవాడలో అనేక లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు కాలనీలలోకి భారీ ఎత్తున వరద నీరు చేరటంతో వేలాది గృహాలు నీటమునిగిపోయాయి. ఈ పరిస్థితులలో ప్రజలు, పిల్లలు, వృద్దులు భోజన సౌకర్యం లేక అల్లాడిపోతున్నారానే వార్తలు వెలువడుతున్న తరుణంలో దివీస్ యాజమాన్యం తక్షణమే స్పందించి ఆకలితో అలమటించే ప్రజల ఆకలి తీర్చాలనే సంకల్పంతో ముందుకు రావడం జరిగింది. ప్రతి రోజూ 1 లక్ష 70 వేల మందికి పైగా ప్రజలకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, సాయంత్రం భోజన సౌకర్యం కల్పించాలని దివీస్ యాజమాన్యం నిర్ణయం తీసుకోవడం జరిగింది. హరే కృష్ణచారిటబుల్ ఫౌండేషన్, ఏ.పీ అక్షయ పాత్ర అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, సాయంత్రం భోజన సౌకర్యం అందజేయుటకు పూర్తి ఏర్పాట్లు చేసింది. ఆహారాన్ని 3 పూటలా రానున్న 5 రోజులపాటు అందించేందుకు అయ్యే ఖర్చు సుమారు 2 కోట్ల 50 లక్షల రూపాయలు దివీస్ సంస్థ హరే కృష్ణచారిటబుల్ ఫౌండేషన్ కు చెల్లింస్తుందని సంస్థ ఎండి. డా. మురళీ కృష్ణ తెలిపారు. అవసరమైతే మరి కొన్నిరోజులు ఆహారాన్ని తయారు చేయించి ముంపు ప్రాంతాలకు పంపిణీచేసేందుకు దివీస్ సంస్థ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఇటువంటి విపత్కర సమయంలో ముందుగ ఆపన్న హస్తాన్ని అందిస్తున్న దివీస్ సంస్థ వారికి హరే కృష్ణచారిటబుల్ ఫౌండేషన్, ఏ.పీ, అక్షయ పాత్ర అనుబంధ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, మంగళగిరి క్లస్టర్, సంస్థ ప్రతినిధి శ్రీమాన్ వంశధార దాస, జిల్లా కలెక్టర్ జి. సృజన ధన్యవాదలు తెలియజేశారు. ముంపు ప్రాంత వాసులకు అక్షయ పాత్ర అనుబంధ సంస్థ ద్వారా ఆహారాన్ని అందించేందుకు సహకరిస్తున్న దివీస్ యాజమాన్యాన్ని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు.

# పెద్ద కొట్టాలలో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు





ఆంధ్ర ప్రగతినంద్యాల రూరల్ సెప్టెంబర్ 02: సామాజిక స్పూర్తితో పాలన చేస్తున్న ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్ అని నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక పెద్దకొట్టాల గ్రామంలో జనసేన నాయకులు పబ్బతి రవి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం మరియు భోజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , తులసి రెడ్డి , కొట్టాల శివ నాగిరెడ్డి , జనసేన సమన్వయకర్త సుధాకర్ హాజరవ్వడం జరిగింది .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని . పవన్ కళ్యాణ్ స్పూర్తి యువతకు ఎంతైనా అవసరమని తెలిపారు ఆయన స్పూర్తితో రాజకీయాలలో అనేకమంది సరికొత్త యువతరం ప్రవేశించిందని ఆయన వివరించారు రాజకీయాల్లో సరికొత్త విధానాలకు శ్రీకారం చుట్టి తనదైన ముద్ర వేయించుకున్న ప్రజల నాడి తెలిసిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని ఫిరోజ్ అభివర్ణించారు. సమస్యలను తెలుసుకునేందుకు ప్రజలు నేరుగా పాలకునికీ చేరెందుకు ప్రజా దర్బార్ను ఏర్పాటు చేసిన ఘనత పవన్ కళ్యాణ్ అన్నారు. ఉప ముఖ్యమంత్రి హెూదాలో ఉండి కూడా ప్రజా సమస్యలను తానే స్వయంగా వినతి పత్రాలు అందుకొని తక్షణ సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతున్న మహా నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు అదేవిధంగా స్థానిక సంస్థల బలోపేతం గ్రామాల అభివృద్ధి మహిళల సాధికారిక కోసం గ్రామ సభలు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రజా నాయకుడు అన్నారు . గ్రామ సభలతో ప్రజల అంగీకారంతో గ్రామాభివృద్ధి సాధ్యమని గుర్తించిన పాలకుడు పవన్ కళ్యాణ్ వివరించారు అదేవిధంగా వన మహెూత్సవం కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసి అడవుల అభివృద్ధి మొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణకు పవన్ కళ్యాణ్ బాటలు వేశారని . నాయకులను కార్యకర్తలను సైనికులుగా తయారు చేసిన మహా నాయకుడు పవన్ కళ్యాణ్ గా ఫిరోజ్ అభిమానించారు. రాజకీయాల్లో అవమానాలు విమర్శలు సహజమని అధికారం చేపట్టాక ప్రజల సంక్షేమం అభివృద్ధి ప్రజా పాలన అవసరమని ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడమే నాయకుడు లక్షణమని పవన్ కళ్యాణ్ ఎప్పుడు చెబుతూ ఉంటారని అలాగే చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందని అందరూ కలిసికట్టుగా పని చేస్తూ ప్రజల సమస్యలను తీరుస్తూ పార్టీలను బలోపేతం చేసుకుంటూ ముందుకెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకోటలో గ్రామ ప్రజలు జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశానికి పట్టెడన్నం పెట్టే రైతన్నలపై ఇంత నిర్లక్ష్యమా.!

-వరద ముంపుకు గురైన వరి నాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారులు.
-మీ బాధలతో మాకు పనేంటి అంటున్న వ్యవసాయ అధికారులు



**ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు సెప్టెంబర్ 02 :**
దేశానికి పట్టెడన్నం పెట్టే రైతన్నలపై ఇంత నిర్లక్ష్యమా.! మీ బాధలతో మాకు పని ఏంటి అంటున్న బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారులపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో బండి ఆత్మకూరు మండలంలోని చాలా గ్రామాల్లో వరి నాట్లు వరద నీరు ముంచెత్తడంతో వరినట్లు అన్ని నేలకొరిగాయి. ఇప్పటికీ కొన్ని పొలాల్లో వరద నీరు అలాగే ఉంది. వరద నీరు వెళ్లిన పొలాల్లో వరి నాట్లు అన్ని బురద మాయమయ్యాయి. బండి ఆత్మకూరు పక్క మండలాలైన వెలుగోడు మహానంది మండలాల్లో మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను పర్యవేక్షించారు. బండి ఆత్మకూరు మండలంలో మాత్రం వ్యవసాయ అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి. ఈ విషయాన్ని జిల్లా వ్యవసాయ అధికారికి తెలియజేసిన బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారులకు సమాచారం ఇచ్చారో లేదో తెలియదు కానీ సోమవారం మాత్రం మండలంలోని వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణకు వెళ్లకపోవడం సిగ్గుచేటు. జి లింగాపురం గ్రామంలో వందలాది ఎకరాల్లో వరి నాట్లు దెబ్బతిన్న ఆ గ్రామ వ్యవసాయ అధికారి ఏ ఒక్క పొలాన్ని పర్యవేక్షణ చేయకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పట్టినట్లుగా ఉంది. అసలు బండి ఆత్మకూరు మండలంలో సంక్షేమం కోసం పాటుపడవలసిన వ్యవసాయ శాఖ నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అన్న ప్రశ్నలు ప్రశ్నలు గానే మిగిలిపోతున్నాయి. అసలు రైతుల బాధలే మాకు అవసరం లేదు అన్నట్లుగా బండి ఆత్మకూరు వ్యవసాయ అధికారుల పనితీరు స్పష్టంగా కనబడుతుంది. ఇప్పటికైనా నంద్యాల జిల్లా కలెక్టర్ బండి ఆత్మకూర్ మండల వ్యవసాయ అధికారులపై విచారించి చర్యలు తీసుకోవాలని రైతన్నలను ఆదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

# వరద సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్న మంత్రి నారా లోకేష్.!

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 02:
ప్రస్తుతం. 109 బోట్ల ద్వారా ఆహారం, తాగునీటి సరఫరాతో పాటు నిరాశ్రయుల తరలింపు.
ఇప్పటి వరకు విజయవాడ నగరంలో వరద ప్రభావిత ప్రాంతాలైన సింగ్ నగర్, రామలింగేశ్వర నగర్ తదితర ముంపు ప్రాంతాల నుండి 15 వేల మందికి పైగా నిరాశ్రయుల తరలింపు. వరద బాధితులకు నగరంలోని ప్రధాన కళ్యాణ మండపాలు, హెూటళ్లలో ఆశ్రయం.
భారీ వరద కారణంగా నిలిపోయిన సెల్ సిగ్నల్స్ పునరుద్ధరణకు చర్యలు. నగరంలోని 49 ప్రాంతాల్లో 1,39,815 ఇళ్లకు నిలిచిపోయిన విద్యుత్ పునరుద్ధరణకు యుద్ధప్రాతిపదికన చర్యలు. సహాయ చర్యలకు సంబంధించి వివిధ ప్రభుత్వ విభాగాధిపతులకు బాధ్యతలు అప్పగించి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్న మంత్రి లోకేష్. డ్రోన్ల సహకారంతో వరద ముంపు ప్రాంతాల్లో సమస్యలను గుర్తిస్తూ ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు.అధికారులకు అప్పగించిన బాధ్యతను ఏమేరకు పూర్తి చేశారన్న విషయమై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న లోకేష్.వరద బాధితులకోసం ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా 81 పునరావాస శిబిరాలు ఏర్పాటు.
విజయవాడ నగరంలో నీటమునిగిన రవినగర్, వాంబేకాలనీ, జక్కంపూడి ప్రాంతాల్లో ఎంఐ-17 హెలికాప్టర్ ద్వారా 3వేల కిలోలు, ఎఎల్-హెచ్ ద్వారా 2వేల కిలోల ఆహారం, వాటర్ బాటిళ్లు జారవేత. వివిధ ప్రాంతాలనుంచి ఆహారాన్ని రప్పించి బాధితులకు చేరవేసే బాధ్యతను సీనియర్ ఐఎఎస్ అధికారి జి.వీరపాండ్యన్ కు అప్పగింత.పొరుగు జిల్లాలైన బాపట్ల, గుంటూరు, ఏలూరు జిల్లాల నుంచి ఆహార పొట్లాలను పంపించాలని టెలీకాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి ఆదేశం.వరదముంపు ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా మెడికల్ టీమ్ లు ఏర్పాటుచేయాలని వైద్య,ఆరోగ్యశాఖ కార్యదర్శి కృష్ణబాబుకు సూచించిన ముఖ్యమంత్రి.వరదముంపునకు గురైన సింగ్ నగర్, జక్కంపూడి, కండ్రిగ, అజిత్ సింగ్ నగర్, డాబా కొట్ల సెంటర్, లూనా సెంటర్ ప్రాంతాల్లోని అపార్ట్ మెంట్ పై అంతస్థుల్లో నివసిస్తున్న వారికి డ్రోన్ల ద్వారా ఆహార పొట్లాల పంపిణీ. ఆరు హెలీకాప్టర్ల ద్వారా పులిహెూర, బిస్కట్లు, మందులు, వాటర్ బాటిళ్లు, సాఫ్ట్ డ్రింక్స్ జారవిడుస్తున్న ఎన్ డిఆర్ ఎఫ్ బృందాలు.టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070 లకు వస్తున్న విన్నపాలపై ఎప్పటికప్పుడు స్పందించేలా ఏర్పాట్లు, ఐవిఆర్ఎస్ ద్వారా వరదబాధిత ప్రాంతాల ప్రజలనుంచి సహాయచర్యలను వాకబు చేస్తున్న యంత్రాంగం.వరద ముంపు ప్రాంతాల్లో 3.9లక్షల ఆహార పొట్లాలు పంపిణీ చేయాలని అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.

# ప్రకాశం బ్యారేజ్ వద్ద స్వల్పంగా తగ్గిన వరద ఉధృతి..!

***(మొదటి పేజి తరువాయి)***
ప్రకాశం బ్యారేజ్‌కు 4 బోట్లు కొట్టుకురావటం వెనుక వైఎస్సార్సీపీ కుట్ర ఉండొచ్చని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. వైఎస్సార్సీపీ నేతలు అంత దుర్మార్గం చేయగల ఘనులేనని విమర్శించారు. గేట్ల నిపుణుడు కన్నయనాయుడు సలహాతో రాత్రికి ప్రకాశం బ్యారేజ్ వద్ద మరమ్మతు పనులు చేస్తారన్నారు. బుడమేరుకు పడిన 3 గండ్లను ఈ రాత్రికి పూడ్చే ప్రయత్నం చేస్తామన్నారు.అయితే ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బ్యారేజీ నుంచి నీటి విడుదలతో పలు గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. యనమలకుదురు సమీపంలో రక్షణగోడకు సమాంతరంగా వరద ప్రవహిస్తోంది. రక్షణగోడకు పైబడి నీరు ప్రవహిస్తే పలు కాలనీలు నీట మునిగే ప్రమాదం ఉంది. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 03 సెప్టెంబర్ 2024

# వక్ఫ్ చట్ట సవరణపై అభిప్రాయ సేకరణ చేపట్టిన ముస్లిం జేఏసీ.

ఆంధ్రప్రగతి నంద్యాల సెప్టెంబర్02:
బీజేపీ కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ నంద్యాల పట్టణంలోని బదర్ మస్జిద్ ఆవరణంలో నంద్యాల అసెంబ్లీ ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమం చేపట్టడం జరిగిందని జేఏసీ కన్వీనర్ గన్ని అబ్దుల్ కరీం పేర్కొన్నారు.
ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలోవారు మాట్లాడుతూ ఈ బిల్లును ఎట్టి పరిస్థితుల్లో సమర్ధించబోమని వీధి వీధిన వాడవాడలా తిరిగి ముస్లిం సమాజం యొక్క అభిప్రాయాలను సేకరించి జాయింట్ పార్లమెంటరీ కమిటీ పంపిస్తున్నామని తెలిపారు.కో కన్వీనర్ మహబూబ్ బాషా మాట్లాడుతూ ఇప్పటికైనా టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం పార్లమెంటులో బిల్లుకు మద్దతు తెలిపి బయటకు వచ్చి వక్ఫ్ బిల్లుకు మేము వ్యతిరేకం అనడం చాలా దారుణమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.తెలుగుదేశం పార్టీ ముస్లింల పట్ల ద్వంద వైఖరి అవలంభిస్తూ ముస్లిం సమాజానికి తీవ్రంగా నష్టపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా



తమ వైఖరిని మార్చుకోవలన్నారు.
దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబాన్.కౌన్సిలర్ తమిమ్ కో అప్షన్ సభ్యులు సలాముల్లా తమ అభిప్రాయాలను తెలిపి ముక్తకంఠంతో వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించారు.
ఈ కార్యక్రమంలో జేఏసీ కార్యవర్గ సభ్యులు ఇద్రిస్.షేక్.పుణ జుబేర్ సుహైల్ రానా సర్దార్ నూర్ బాషా మహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ చొరవతో నేత్రదానం చేసిన ఆదిలక్ష్మమ్మ

**-కుటుంబ సభ్యుల సహకారంతో ఆదిలక్ష్మి నేత్రాలు సేకరించిన రెడ్ క్రాస్ సొసైటీ.**

**-జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిని డాక్టర్ మాధవి లత చేతుల మీదుగా సర్టిఫికెట్ పంపిణీ.**



ఆంధ్రప్రగతి నంద్యాల సెప్టెంబర్ 02:
నంద్యాల పట్టణం దేవనగర్ కు చెందిన ఎస్. ఆదిలక్ష్మి అనారోగ్యంతో సోమవారం ఉదయం 6.గంటలకు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి కోమాలో చేరగా వారి కుమారులు నరేంద్ర కుమార్ నాగేశ్వరరావు అవయదానం కోసం రెడ్ క్రాస్ సొసైటీ వారిని సంప్రదించగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల, ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ , రెడ్ క్రాస్ ట్రెజరర్ నాగేశ్వరావు తక్షణమే హాస్పిటల్ కి వెళ్లి అక్కడి వైద్యులతో మాట్లాడి, రిపోర్టులను పరిశీలించి అనారోగ్య కారణంగా ప్రధాన అవయవాలు దానం చేయడానికి ఉపయోగపడవని నిర్ధారించి నేత్రదానానికి వారిని ఒప్పించడం జరిగింది. చైర్మన్ సూచన మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఐ బ్యాంకు కర్నూల్ టెక్నీషియన్స్ నాగన్న, ప్రదీప్ ఆదిలక్ష్మమ్మ నేత్రాలను సేకరించారు.ఈ సందర్భంగా నేత్రదానాలు చేసిన ఆది లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు రెడ్ క్రాస్ వారి సర్టిఫికెట్ ను జిల్లా నివారణ సంస్థ డాక్టర్ మాధవి లత చేతులమీదుగా అందించడం జరిగింది, అలాగే సేకరించిన నేత్రాలను ఐ బ్యాంకు వారికి అందజేయడం జరిగింది.
ఈ సందర్భంగా నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ శ్రీ కండే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరణించిన తర్వాత వారి శరీరం మట్టిలో కలిసిపోక ముందే సందర్భంతో ఉన్నవారికి చూపులు ప్రసాదించే గొప్ప అవకాశం ఒక మరణించిన వారికే వస్తుంది అటువంటి బ్రోతర కార్యక్రమాన్ని బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన ఆది లక్ష్మమ్మ కుమారులైన నాగేశ్వరరావు, నరేంద్ర గార్లను అభినందించారు. ప్రతి ఒక్కరు కూడా ఈ విధంగా వీరి బాటలోనే నడిచి మన దేశంలో అంధత్వం లేకుండా చేసేటందుకు మరణించిన తర్వాత నేత్రదానం చేయుటకు కుటుంబ సభ్యులు ముందుకు రావాలని వారి కుటుంబ సభ్యులు మరణించిన వారి నేత్రదానం వల్ల ఇంకా ఇద్దరు కు చూపులు ప్రసాదించిదం వల్ల వారు ఈ ప్రపంచాన్ని చూడడంతో వారు ఇంకా చిరంజీవిలుగా జీవించినట్లే అని తెలిపారు.నన్ను జిల్లా ఆర్గాన్ డొనేషన్ కోఆర్డినేటర్ గా ఎంచుకున్న ఈ 20 రోజుల్లో ఐదు మంది మరణించగా వారి కుటుంబ సభ్యులను మోటివేషన్ చేయగా వారిలో ముగ్గురు నేత్రదానం చేయడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కంటి విభాగం అసిస్టెంట్ కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల జీవితాలలో వెలుగు నింపిన గొప్ప నాయకుడ వైయస్ ఆర్

**-దివంగత మహానేత డాక్టర్ వైఎస్ఆర్ 15వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 02:
దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైఎస్ఆర్ 15వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి గృహం నందు ఎమ్మెల్సీ ఇస్సాక్ భాషా ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్పర్సన్ బాబున్నీసా మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ లు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు డాక్టర్ వైఎస్ఆర్ నిలువెత్తు చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహానేత స్పూర్తితో ముందుకు నడవాలని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇస్సాక్ బాష మాట్లాడుతూ... దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆ మహానేత మనందరిని విడిచి వెళ్లిపోయి 15 సంవత్సరాలు గడిచాయంటే ఎంతో బాధగా ఉందని అన్నారు. డాక్టర్ వైయస్సార్ పేద ప్రజలకు ఉపయోగకరమైన సంక్షేమ పథకాలలో ఆరోగ్యశ్రీ, 104, 108, జలయజ్ఞం వంటి బృహత్తర పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. అలాగే ముస్లిం మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించి మైనార్టీల జీవితాలకు ఊతమిచ్చారని గుర్తు చేశారు. ఇటువంటి గొప్ప పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని పొందారని , డాక్టర్ వైయస్సార్ కు మరణం లేని మహానేత అన్నారు. డాక్టర్ వైయస్సార్ ను రాజకీయ మార్గదర్శకుడిగా తీసుకోవాలని, వారి స్ఫూర్తి ఆదర్శాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పిలుపునిచ్చారు.



మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా మాట్లాడుతూ... మహానేత పెద్దాయన వర్ధంతి పురస్కరించుకొని వారికి ఘన నివాళి అర్పిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డా . వైయస్సార్ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పేదల గుండెల్లో స్థానాన్ని సంపాదించారని తెలిపారు. మహానేత ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు చంద్రశేఖర్, డా.శశికళ రెడ్డి, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఏపీ స్టేట్ జనరల్ సెక్రెటరీ దాల్ మిల్ అమీర్ , మున్సిపల్ వైస్ చైర్మన్ లు గంగిశెట్టి శ్రీధర్ ,పామ్ షావలి, మాజీ మున్సిపల్ చైర్మన్ కైప రాముడు, వైసిపి నాయకులు దేశం సుధాకర్ రెడ్డి ,ముస్లిం జేఏసీ నాయకులు, వైసిపి కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులు, మాజీ కౌన్సిలర్, వార్డు ఇన్చార్జిలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చాబోలు గ్రామంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 02:
నంద్యాల మండలం చాబోలు గ్రామంలో టిడిపి నాయకులు ఇలియాస్, గుర్రప్ప , జనసేన రాయలసీమ కమిటీ మెంబర్ సందీప్, చాబోలు జనసేన నాయకులు నాగార్జున, ముస్లిం మైనారిటీ నాయకుల రఫీ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ , పబ్బతి రవి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఈ అవకాశం కల్పించిన జన సైనికులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పవన్ కళ్యాణ్ మొదటగా రాజకీయంలోకి వచ్చినప్పుడు ఎంతోమంది అవమానాలు చేశారని కానీ వాటన్నిటిని సైలెంట్ గా ఉంటూ ఒక చరిత్ర సృష్టించారని, పవన్ కళ్యాణ్ నిలబడిన 21 స్థానాలు రెండు ఎంపీ స్థానాలు కైవసం చేసుకుని 100% గెలిపించుకొని రాజకీయ చరిత్ర సృష్టించిన వ్యక్తి శ్రీ పవన్ కళ్యాణ్ గారిని విమర్శకుల ప్రశంసలు పొందిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అటువంటి వ్యక్తి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని వారు ఇలాంటి పుట్టినరోజు మరెన్నో వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలియజేశారు . అనంతరం స్థానికంగా ఉన్న ఉర్దూ పాఠశాలలో మొక్కలను నాటారు. గ్రామంలో ఉన్న 50 మంది జన సైనికులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన జనసైనికులందరికీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ రక్తదాన సర్టిఫికెట్లను అందజేశారు. అలాగే 100 మంది నిరుపేద కుటుంబాలకు సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న టిడిపి నాయకులు , కార్యకర్తలు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంద్యాల బొగ్గులైన్ వీధిలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 02:
నంద్యాల బొగ్గులై న్ వీధిలో జనసేన నాయకులు నగేష్ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసి రెడ్డి, త్రీ టౌన్ సీఐ సూర్య మౌళి , టిడిపి జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్, పబ్బతి రవి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. ఈరోజు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జన సైనికులు చాలా స్వచ్ఛందంగా స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని



వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ అలాగే రక్తదానం , అన్నదానం , పళ్ళు పంపిణీ , చీరలు పంపిణీ అలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు చేయడం చాలా సంతోషమని అందరూ ఇలాగే ముందుకు వచ్చి ప్రజలకు సహాయ పడాలని . జనసేనని ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు . అనంతరం రక్తదానం చేసిన 50 మంది జనసేనకులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది అలాగే




150 మందికి మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే పుట్టినరోజు కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి , జనసేన నాయకులు , కార్యకర్తలు మాజీ కౌన్సిలర్ కృపాకర్ మిద్దె హుసేని దీపక్ రెడ్డి సంఘ జయంతి సురేష్, గిరి శ్రావణ్ కట్టల చాంద్ కేదార్ అశోక్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి.

**-పి.జి.ఆర్.ఎస్ వ్యవస్థను పటిష్టం చేసాం.**

**-అర్జీలను గడువు లోపు పరిష్కరించండి.**

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 02:
జిల్లా కేంద్రంలో పిజిఆర్ఎస్ వ్యవస్థను పటిష్టం చేశామని, ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి వేగవంతంగా నాణ్యతతో పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం - (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. డిఆర్వో ఎ. పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఉమామహేశ్వరి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా అధికారులను సూచించారు. కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ సిస్టంను పటిష్టం చేశామని... ముఖ్యమంత్రి కార్యాలయం నుండి కూడా సిబ్బందికి శిక్షణ ఇచ్చారని ఈ మేరకు ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కార మార్గాలు చూపాలన్నారు. దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడటంతో పాటు రీఓపెన్ కాకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారంలో అలక్ష్యం చేయకుండా అర్జీదారులు సంతృప్తిపరిచేలా చూడాలని అధికారులకు సూచించారు.



1)కొలిమిగుండ్ల మండల గ్రామ వాస్తవ్యులు సురేష్ తాను నిరుద్యోగినని గత పది సంవత్సరాలుగా గ్రామ పొలిమేర సర్వే నెంబర్ 322 లో వున్న ఐదు ఎకరాల భూమిలో 10 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నానని... సర్వే చేయించి పట్టా, పాస్ బుక్ మంజూరు చేయగలరని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
2)బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామస్థుడైన పి.బాలస్వామి తన పూర్వీకుల ఆస్తి వారసత్వముగా సక్రమించిందని గ్రామ సర్వేనెంబర్ 511 లో 3.22 ఎకరాలలో 0.48 ఎకరాల భూమి తనకు వస్తుందని, సంబంధిత భూమి ఎండోమెంట్ వారి ఆధీనంలో ఉందని ఎండోమెంట్ ద్వారా ఎన్వోసీ ఇప్పించగలరని కలెక్టర్ గారికి దరఖాస్తు సమర్పించుకున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో 76 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విథిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# సాయిబాబా నగర్ నందు ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 02:
నంద్యాల సాయిబాబా నగర్ నందు జనసేన నాయకులు అశోక్ టైలర్స్ దస్తగిరి పృథ్వీరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రజల మనిషిగా సమాజ శ్రేయోభిలాషిగా జనహితాన్ని కోరుకునే నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్కు ఫిరోజ్



జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా జీవితంలో నిబద్ధతతో ఉండే నాయకుడిగా ఆయన మరిన్ని మైలు రాళ్లు దాటాలని ఆయన ఆకాంక్షించారు. చలన చిత్ర సీమలో తిరుగులేని కథానాయకుడిగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న పవన్ కళ్యాణ్ రానున్న రోజుల్లో మరిన్ని అద్భుతాలు చేయాలని



అన్నారు. ప్రజల మనిషిగా సమాజ శ్రేయోభిలాషిగా జనహితాన్ని కోరుకునే పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆరోగ్యం, ఆనందాలతో ఉండాలన్నారు.
ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ పబ్బతి రవి సాయిరాం గణేష్ సాయి గౌరీ దీపక్ రెడ్డి కట్టల చాంద్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న నష్ట వివరాల నివేదికలు ఇవ్వండి.

## -టెలికాన్ఫరెన్స్ లో అధికారులను ఆదేశించిన రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 02:
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన కారణంగా జిల్లాలో రెండు రోజులు పాటు కురిసిన భారీ వర్షాలకు 11, 238 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని అధికారులు ప్రాథమిక అంచనా వేశారని రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక వసతులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.
సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు. జిల్లాలో భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు, రోడ్లు, శిలావస్థలో ఉన్న మట్టి మిద్దెలు, పారిశుధ్య చర్యలు తదితర అంశాలపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.
వర్షాలు కొనసాగుతుండడంతో నష్ట తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని జరిగిన నష్టాన్ని అంచనా వేసి వాస్తవ నివేదికలు అందజేయాలని మంత్రి ఆదేశించారు. వర్షాలకు గ్రామాలలో 6 పక్కా ఇళ్ళు పూర్తిగా, 43 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు. జిల్లాలో 2 గొర్రెలు మృత్యువాత పడ్డాయని మంత్రి తెలిపారు. పాములపాడు మండలం వేంపేట గ్రామంలో డయేరియా కేసులు పెరగకుండా 24 గంటల పాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని మెడికల్ అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లాలో కుందు



మద్దిలేరు, పాలేరు వాగుల ప్రవాహాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పరివాహాక ప్రాంతాల్లో మునిగిన పంటల నష్టాన్ని అంచనా వేయాలని మంత్రి అధికారులు ఆదేశించారు. మట్టిమిద్దెలు ఉన్న గ్రామాలలో ప్రాణ నష్టం జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. వర్షాలతో దెబ్బతిన్న రహదారులపై నష్ట వివరాలను సేకరించి నివేదికలు ఇవ్వాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులను మంత్రి ఆదేశించారు. దోమల నివారణ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకుంటూ పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

**రాష్ట్రంలో నెలకొన్న అకాల వర్షాలపై మంత్రి సమీక్ష..**

వరద తీవ్రత ఎక్కువగా ఉన్న ఎన్టీఆర్, గుంటూరు, పశ్చిమగోదావరి, పల్నాడు జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన వరద సహాయక చర్యలను ముమ్మరం చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 1000 కిలోమీటర్ల రహదారులు దెబ్బతిన్నాయని ఆర్ అండ్ బి అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారన్నారు. తీవ్ర వరద ప్రభావిత జిల్లాల్లో నిరంతరం అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ రవాణాకు ఆటంకం లేకుండా యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరద నష్టంపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి నివేదికలు ఇవ్వాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో వరద నీటితో దెబ్బతిన్న వంతెనల ప్రదేశాలలో ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ మార్గాలకు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## శ్రీ కాళికాంబ చంద్రశేఖర స్వామి దేవస్థానం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 02:
నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ నందు గల శ్రీ కాళికాంబ చంద్రశేఖర స్వామి దేవస్థానం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ దేవస్థానముకు విచ్చేసి కమిటీ సభ్యులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఈరోజు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శ్రీ కాళికాంబ దేవస్థానం నందు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆ అమ్మవారి దీవెనలు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలియజేశారు. అనంతరం కమిటీ సభ్యులు ఎన్ఎండి ఫిరోజ్ ను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కండె శ్యామ్ సుందర్ లాల్, బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్త, తిరివీది మణికంఠ, తొమ్మంద్ర నాగరాజు,విజయ్, బద్రిసెట్టి రవి, రమేష్, అల్లురయ్య, కామిని మల్లికార్జున,మిద్దె హుస్సేన్, గెలివి శేఖర్, దేవస్థాన ఈవో , సిబ్బంది, కాళిమాత సేవా సమాజ్ సభ్యులు.

## ఎన్ఎండి ఫిరోజ్ యువసేన ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం.




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 02:నంద్యాల ముద్దుబిడ్డ యువనేత తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారి పుట్టినరోజు సందర్భంగా వారి అభిమానులు ఆధ్వర్యంలో నంద్యాలలో 4 వ తేదీ ఉదయం 9 గంటలకు , ఎన్టీఆర్ షాది ఖానా, ఆత్మకూరు బస్టాండ్ నంద్యాల నందు మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది. ఈ మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నందు నంద్యాల నియోజకవర్గ పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళ అద్దాలు, మందులు, ఆపరేషన్లు ఉచితంగా చేయించబడును మరియు అవసరమైన వారికి ఉచిత రవాణా మరియు భోజన వసతి కల్పించబడును.కావున నంద్యాల నియోజకవర్గ పేద ప్రజలు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరుచున్నాము.గమనిక : ఈ వైద్య శిబిరానికి వచ్చేవారు ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు జిరాక్స్ తమ వెంట తీసుకురావలెను.

# వాగులు, వంకల వద్ద గట్టిగా నిఘా పెట్టండి.

## -పారిశుధ్య చర్యలు ముమ్మరం చేసి ఆరోగ్యవంత జిల్లాగా తీర్చిదిద్దండి.
## -పంట నష్టం పై ప్రాథమిక నివేదికలు ఇవ్వండి. -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 02:
భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగి బ్రిడ్జిలపై ప్రవహిస్తున్న నీటికిరువైపులా నిరంతర నిఘా ఉంచి రాకపోకలకు అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటనరీ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా భారీ వర్షాలు, పిజిఆర్ఎస్, సంక్షేమ హాస్టళ్ల పనితీరు, ఈ-పంట, పారిశుద్ధ్యం, రక్షిత మంచినీటి సరఫరా తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో బ్రిడ్జిలపై పారుతున్న నీటిలోకి రాకపోకలు నిలుపుదల చేసి ఇరువైపులా నిరంతర నిఘా ఉండాలని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్రధానంగా నల్లమల్ల అటవీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల వల్ల శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలలోని అన్ని మండలాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయని నీరు నిల్వ ఉండకుండా బయటకు పంపేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ... అక్కడి ప్రజానీకానికి సంబంధిత




అధికారులు అందుబాటులో వుండి అత్యవసర సేవలు అందించాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు, పండ్ల తోటలు, పశు నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక నివేదికలు అందజేయాలని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులను ఆదేశించారు. వర్షాల వల్ల క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఇవ్వాలని అంకెల గారిడి ఇస్తే తాను ఒప్పుకోనని స్పష్టం చేశారు. జిల్లాలో ఇ-పంట నమోదు నత్త నడకగా నడుస్తోందని ఇప్పటికే పూర్తయింటే ప్రయోజనకరంగా ఉండేదని... నిర్ణీత గడువులోగానైనా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో 27,203 మట్టి మిద్దెలు ఉన్నాయని... వర్షాల వల్ల పాక్షికంగా, పూర్తిగా దెబ్బతిన్న గృహాల నివేదికలు ఇవ్వాలని పంచాయతీ అధికారిని ఆదేశించారు. జిల్లాలో పారిశుధ్య పరిస్థితులు అధ్వాన స్థితిలో ఉన్నాయని వర్షాల నేపథ్యంలో పారిశుధ్య చర్యలు ముమ్మరం చేసి ఆరోగ్య జిల్లాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఇంత పెద్ద ప్రభుత్వ యంత్రాంగం ఉండి వేంపెంట గ్రామంలో 30 డయేరియా కేసులు నమోదయ్యాయన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు క్షేత్రస్థాయిలో అధ్వాన పరిస్థితిలో పనిచేస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒకరి మీద ఒకరు చెప్పుకోకుండా సమన్వయంతో పనిచేసి డయేరియాను నియంత్రణలోకి తెస్తూ ఇకపై ఏ ఒక్క కేసు నమోదైన ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లాలో ఉన్న 142 సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఇవ్వడం లేదని ఆదివారం జరిగిన సంఘటన గుర్తు చేస్తూ ఇకపై ఏ హాస్టల్లోనైనా ప్రభుత్వ మెనూ ప్రకారం ఇవ్వకపోతే తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సంబంధిత హాస్టళ్లను ఆర్డీవోలు, తాసిల్దారులు, స్పెషల్ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తూ వాస్తవ నివేదికలను ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎ. పద్మజ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దివంగత మాజీసీఎం డాక్టర్ వైఎస్ ఆర్ వర్ధంతికి ఘనంగా నివాళులు.

### -దాసరి చింతలయ్య, నంద్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 02:
డాక్టర్ వైస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా నంద్యాల లోని తిక్క స్వామి దగ్గర డాక్టర్ వైస్సార్ విగ్రహంనకు టౌన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో పూల మాల వేసి నివాళులు అర్పిచారు.రాజశేఖరరెడ్డి పీసీసీ అధ్యక్షులు గా రాష్ట్ర ముఖ్య మంత్రి గా రెండు సార్లు చేసి కాంగ్రెస్ పార్టీ లో అనేక పదవులు చేసి రాష్ట్ర ము లో ముఖ్య మంత్రి



హోదాలో ఉచిత కరెంట్ ఫిజు రిమెబర్ మెంట్ ఆరోగ్యశ్రీ ముస్లిం సోదర్లకు 4%రిజర్వేషన్ 104,108 అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన నాయకుడు ఆనాడు ప్రతిపక్షనాయకులను గౌరవించడం తెలిసిన వ్యక్తి నేటి నాయకులకేంద్రం రాష్ట్ర లలో ప్రతిపక్షం లేకుండా చేసి పరిపాలన చేయాలి అని చేస్తున్నారు అని దాసరి చింతలయ్య అన్నారు. ఆరోజు చేవెళ్ల నుండి ఇచ్చాపురం వరకు పాదయాత్ర చేసి రైతు లకు రెండు తెలుగు రాష్ట్ర లలో రైతు లు పడుచున్న కష్టాలను స్వయంగా చూసి వారి కష్టాలను తీర్చిన నాయకుడు రాజశేఖరరెడ్డి మహిళా లకు బ్యాంకు ల ద్వారా పావల్ వడ్డీకి రుణాలు ఇచ్చివారిని లక్షదికారులుగా చేసి వారి మన్నలను పొందిన ముఖ్య మంత్రి గా మన నంద్యాల జిల్లా లో పావురాలగుట్ట దగ్గర ప్రమాద వసాదు నేటికి 15సంవత్సరలు అయినది నేటికి రాజశేఖరరెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో టౌన్ అధ్యక్షులు దాసరి చింతలయ్య పీసీసీ అధికారప్రతినిధి ఊకోటు వాసు ట్రెజరర్ ప్రసాద్ ఉపాధ్యక్షులు ఆనంద్ రావు మైనారిటీ నాయకులు చాబోలు సలాం హమ్మద్ జజర్ రవి పాస్టర్ పాల్ రాజ్ యాదవ్ మొదలగు కాంగ్రెస్ నాయకులు పాలుగోన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి లక్ష రూపాయల చెక్కు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 02:
రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల కారణంగా. అనేక కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. వరద బాధితుల సహాయార్థం జంబులయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వర్ధం శెట్టి విద్యావతి ముఖ్యమంత్రి సహాయనిధికి లక్ష రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ గారికి అందజేశారు. సోమవారం కలెక్టరేట్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారికి వరద బాధితుల సహాయార్థం మానవతా దృక్పథంతో లక్ష రూపాయల చెక్కును చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అందచేశారు.

## కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న తాలూకా సిఐ పై చర్యలు తీసుకోవాలి.

### -అవినీతికి పాల్పడిన సీఐపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తాం.. ఏపీ మహిళా సమాఖ్య డిమాండ్.

ఆంధ్రప్రగతి నంద్యాల సెప్టెంబర్ 02:
నంద్యాల తాలూకా సిఐ అస్రార్ భాష కానాల గ్రామానికి చెందిన లతా అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదును ఏమాత్రం లెక్కచేయకుండా నిర్లక్ష్యం వహిస్తూ అవినీతికి పాల్పడి ఆమె అత్త భర్తలకే ప్రోత్సహిస్తూ కేసు నమోదు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న సిఐపై చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష




కార్యదర్శులు లక్ష్మీదేవి రజిత మహిళా నాయకురాళ్ళు ఎస్.మున్నిసుశీలమ్మ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన రాత అనే మహిళ ఎనిమిది సంవత్సరాల క్రితం గోస్పాడు మండలం జిల్లెల గ్రామానికి చెందిన హరి రవీంద్రతో వివాహం జరిగిందని ముగ్గురు పిల్లల సంతానం కలిగిన ఆమెను అత్త. మహాలక్ష్మి భర్త హరి రవీంద్ర ఆడపడుచు శ్రీలక్ష్మి తో పాటు అత్త తమ్ముళ్లు బాల నరసింహులు పెద్ద నరసింహులు ఐదు మంది నానా రకాలుగా వే ధిస్తూ మానసికంగా శారీరకంగా ఇబ్బందులు గురిచేస్తూ ఉన్నారని ఈ విషయంపై గోస్పాడు పోలీసులకు వెళ్లిన న్యాయం జరగకపోవడంతో నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ లో గత 20 రోజుల నుండి తాలూకా సిఐ రోజు విచారణ పేరుతో పిలిపించి న్యాయం చేయకపోగా ఆమె భర్తతో సంసారం చేయడానికి సిద్ధపడిన అత్త వేధింపులు వేధిస్తున్న భర్త ఒక్కడే ఉండడం వల్ల అత్త భర్త పేరు మీద ఆస్తిని ఆడపడుచుకు రిజిస్టర్ చేపించారని ఈ విషయాన్ని అంతా తాలూకా సిఐ కి వివరించిన ఒక లాయర్ ద్వారా సిఐ కి పెద్ద మొత్తం డబ్బులు ముట్టడంతో లతా ఇచ్చిన ఫిర్యాదును నిర్లక్ష్యం చేస్తూ కేసు నమోదు చేయకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో రోజురోజుకు మహిళలకు రక్షణ లేకుండా అనేక అక్రమాలు అత్యాచారాలు జరుగుతున్నాయంటే ఇలాంటి నిర్లక్ష్యం వహి స్తున్న పోలీసు అధికారులు ఉండడంతో మహిళలకు రక్షణ కరువైందని జిల్లా ఎస్పీ కానాలకు చెందిన లతకు న్యాయం జరిగేలా చూడాలని, లతకు న్యాయం జరిగేంత వరకు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేపట్టేందుకు సన్నద్ధమవుతున్నామని వారు తెలిపారు.

## ఫిర్యాదులను నిర్ణీత సమయం లోపల పరిష్కరించండి

**-విచారణ జరిపి చట్ట పరిధిలో పరిష్కరించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ.**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**




ఆంధ్రప్రగతి నంద్యాల సెప్టెంబర్ 02:
నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ “ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక” కార్యాక్రమంలో సివిల్ తగాదాలు, అత్తారింటి వేధింపులు,కుటుంబ కలహాలు,అన్నదమ్ముల ఆస్థి పంపకాలలో మనస్పర్ధలు మొదలగునవి ఉన్నాయి.